జర్నలిస్ట్ వార్త
RNI NO :Title-Code :-TELTEL02102
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
KKR NEWS
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, ఆదివారం 14-1-2024 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 116 | పేజీలు : 4 | వెల : 5-00

# మేమూ రామ భక్తులమే

## బండి సంజయ్‌కి ఉత్తమ్ కౌంటర్




, సూర్యాపేట జర్నలిస్ట్ వార్త

:అయోధ్యలో జరగబోయే రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించి బీజేపీ ఎంపీ బండి సంజయ్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మం?డిపడ్డారు.తాము కూడా రామ భక్తలమేనని గుర్తు చేశారు. శనివారం సూర్యాపేటలో పర్యటిస్తున్న సందర్భంగా ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. రామ మందిరం అంశాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ పొలిటికల్ ఈవెంట్‌గా మారుస్తున్నాయని విమర్శించారు.

శంకరాచార్యులు, మఠాధిపతులు కొంతమంది రామమందిర ప్రాణప్రతిష్ఠకు దూరంగా ఎందుకు ఉంటున్నారో బండి సంజయ్ సమాధానం చెప్పాలి. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సునాయాసంగా విజయం సాధిస్తుంది. కేసీఆర్, కేటీఆర్ లాంటి వారు ఎవరు బరిలోకి దిగినా 13 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుస్తాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అభివృద్ధి యజ్ఞం మెరుగ్గా కొనసాగుతోంది. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తాం.

అరు గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నాం. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉంటుంది. గత ప్రభుత్వంలా కాకుండా, వివక్ష లేకుండా రాజకీయ పక్షపాతం లేకుండా సంక్షేమ ఫలాలు అందరికి అందిస్తాం' అని ఉత్తమ్ అన్నారు.

# నూతన పారిశ్రామిక కారిడార్ ప్రతిపాదనను ఆమోదించండి..

## పీయూష్ గోయల్‌కు సీఎం రేవంత్ వినతి



హైదరాబాద్ **జర్నలిస్ట్ వార్త**

వయా మిర్యాలగూడ -విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని కోరారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ. 2,300కోట్లు విడుదలవుతాయన్నారు. కేంద్రమంత్రి గోయల్‌తో సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని, దాన్ని ఉప సంహరించుకొని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతించాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరు చేసిందని, నాటి కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ దానికి శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గోయల్‌కు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్క్ మంజూరు చేసిందని కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి అన్నారు. కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయని, కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్క్ మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఇది మంచి ప్రతిపాదన అని, ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ కేంద్ర మంత్రి సమావేశంలో పాల్గొన్న కేంద్ర అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు బ్రౌన్ ఫీల్డ్ హెూదా ఇచ్చిందని, దానికి గ్రీన్‌ఫీల్డ్ హెూదా ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం అభ్యర్థించారు.



# ఏపీలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

విజయవాడ,జనవరి13 **జర్నలిస్ట్ వార్త**ఏపీలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాలపై వైసీపీ, టీడీపీ-జనసేన కూటమి ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. ఈ క్రమంలో కీలక నేతలకు గాలం వేస్తున్నాయి. కుల సమీకరణాలు ఆధారంగా పావులు కదుపుతున్నాయి. ఈ నేపథ్యంలో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చుట్టూ నేతలు చక్కర్లు కొడుతున్నారు. కొంతకాలంగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న ముద్రగడ తొలుత వైసీపీలో చేరతారనే ప్రచారం జరిగింది. ఇదే సమయంలో టీడీపీ-జనసేన నేతలు పావులు కదిపారు. జనసేన నేత బొలిశెట్టి శ్రీనివాస్ రెండు రోజుల క్రితం ముద్రగడను కలిశారు. ఆయనతో చర్చలు జరిపారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పంపిన సందేశాన్ని ఆయనకు వివరించారు. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే టీడీపీ నేత జ్యోతుల నెహ్రూ ముద్రగడ ఇంటికి వెళ్లడం ఆసక్తిగా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు దూతగానే జ్యోతుల నెహ్రూ.. ముద్రగడ ఇంటికి వచ్చారనే చర్చ జరిగింది. తాజాగా జనసేన నేత బొలిశెట్టి శ్రీనివాస్ మరోసారి ముద్రగడను కలవడం ఆసక్తికరంగా మారింది. పవన్ నే స్వయంగా కిర్లంపూడి వచ్చి ముద్రగడను కలుస్తారనే బొలిశెట్టి వెల్లడించారు. ఈ నెల 20 లేదా 23న ముద్రగడతో పవన్ కల్యాణ్ భేటీ అవుతారని తెలిపారు.

## పల్లెకు బయలుదేరిన

# పట్టణ ప్రజలులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రద్దీ
అదనపు బస్సులు నడుతుపున్న ఆర్టీసీ
తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు
బోసిపోతున్న జంటనగరాలు




3 లో

# గుజరాత్ లో డబ్బుల సునామీ..



3 లో

# విజయవాడ హైవేపై భారీ రద్దీ

- సొంతూళ్లకు బయలదేరిన వందలాది వాహనాలు
- ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల పడిగాపులు
- వరుసగా రెండోరోజూ తప్పని ట్రాఫిక్ చిక్కులు



# నూతన పారిశ్రామిక కారిడార్లు

## జాతీయ చేనేత కేంద్రం ఏర్పాటు

## కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌లో సిఎం రేవంత్ చర్చలు

న్యూఢిల్లీ,జనవరి13 **జర్నలిస్ట్ వార్త**

హైదరాబాద్ వయా మిర్యాలగూడ -విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని కోరారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ. 2,300 కోట్లు విడుదలవుతా యన్నారు. తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్స్ ఉన్నాయని, ఐఐహెచ్ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఐఐహెచ్‌టీ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప



ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిని ఉప సంహరించుకొని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరు చేసిందని, నాటి కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ దానికి శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గోయల్‌కు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్క్ మంజూరు చేసిందని కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయని, కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్క్ మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది మంచి ప్రతిపాదన అని, ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ కేంద్ర మంత్రి సమావేశంలో పాల్గొన్న కేంద్ర అధికారులకు సూచించారు.

# మణిపూర్ టు ముంబై

## 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ప్రారంభం




న్యూఢిల్లీ: **జర్నలిస్ట్ వార్త**కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టబోయే 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు(జనవరి 14వ తేదీ ఆదివారం) మణిపూర్‌లోని తౌబాల్ జిల్లా నుంచి ఈ యాత్ర ప్రారంభం కానుంది.న్యాయం కోసం పోరాటం నినాదంతో సాగనున్న ఈ యాత్ర 15 రాష్ట్రాల్లో 100 లోక్‌సభ నియోజవర్గాల మీదుగా సాగనుంది. దాదాపు 67 రోజులపాటు 6, 713 కిలోమీటర్లు రాహుల్ పర్యటించనున్నారు. మొత్తం 110 జిల్లాల మీదుగా సాగే ఈ యాత్రను.. మార్చి 20 లేదా 21న ముంబైలో యాత్రను ముగించనున్నారు.మణిపుర్ రాజధాని ఇంఫాల్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర.. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమబెంగాల్, బిహార్, ఝార?ండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా మహారాష్ట్రల్లో సాగనుంది. తన యాత్రలో ప్రధాని మోదీ వైఫల్యాలు, నిరుద్యోగం, ధరల పెంపు, సామాజిక న్యాయం అంశాలు ప్రస్తావించనున్నారు.అయితే, తొలి దశలో జరిగిన భారత్ జోడో యాత్ర పూర్తిగా పాదయాత్ర కాగా.. న్యాయ్ యాత్ర మాత్రం ఎక్కువగా బస్సుల్లో సాగుతుంది. అక్కడక్కడా పాదయాత్ర ఉంటుందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.


# చంద్రబాబుకు పెనమలూరు సెగ..

- బోడె ప్రసాద్ వర్గం ఆందోళన



వివరాలు 2లో

# గుజరాత్ లో డబ్బుల సునామీ..




వైబ్రంట్ గుజరాత్ సదస్సుకు ఈసారి కూడా కంపెనీల నుంచి విశేష మద్దతు లభించింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో భారతీయ, విదేశీ కంపెనీలు గుజరాత్‌లో భారీ పెట్టుబడులకు సంబంధించి పలు ప్రకటనలు చేశాయి. అదానీ గ్రూప్, టాటా గ్రూప్, రిలయన్స్ ఇండస్ట్రీస్, డీపీ వరల్డ్ సహా అనేక చిన్న, పెద్ద కంపెనీలు పెట్టుబడి ప్రతిపాదనల కోసం 41299 అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా గుజరాత్ లోని కంపెనీలు సుమారు రూ.26.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపాయి.వైబ్రంట్ గుజరాత్ 10వ ఎడిషన్‌లో గ్రీన్ ఎనర్జీ రంగంలో చాలా పెద్ద ఒప్పందాలు జరిగాయి. 2022లో గుజరాత్‌లో రూ.18.87 లక్షల కోట్ల విలువైన 57,241 ప్రాజెక్టుల కోసం కంపెనీలు ఎంవోయూలపై సంతకాలు చేశాయి. కోవిడ్ –19 కారణంగా 2021లో జరగాల్సిన సమావేశం రద్దు చేయబడింది. ఈ విధంగా గత రెండు ఎడిషన్లలో మొత్తం 98540 ప్రాజెక్టుల ఎంవోయూలు కుదిరి గుజరాత్‌కు దాదాపు రూ.45 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.
బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ రాజీనామాసెమికండక్టర్లు, ఇ–మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాలలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులు వచ్చాయని వైబ్రంట్ గుజరాత్ అధికారిక ట్విటర్ హ్యాండిల్ పోస్ట్ చేసింది. స్వాతంత్ర్యం వచ్చిన 100వ సంవత్సరంలో అభివృద్ధి చెందిన భారతదేశం (విక్షిత్ భారత్ ఏ 2047) అనే ప్రధాని నరేంద్ర మోడీ కలలను సాకారం చేయడంలో ఇది ఒక పెద్ద అడుగు. ఈ మూడు రోజుల్లో 3500 మంది విదేశీ ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 34 భాగస్వామ్య దేశాలు, 16 భాగస్వామ్య సంస్థలు ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో పెట్టుబడి అవకాశాలను ప్రదర్శించేందుకు కూడా ఈ సదస్సును ఉపయోగించారు. ఈ ఏడాది జరిగిన కార్యక్రమంలో లక్ష్మి మిట్టల్, తోషిహిరో సుజుకీ, ముఖేష్ అంబానీ, సంజయ్ మెహ్రోత్రా, గౌతమ్ అదానీ, జెఫ్రీ చున్, ఎన్ చంద్రశేఖరన్, సుల్తాన్ అహ్మద్ బిన్ సులాయెమ్, శంకర్ త్రివేది, నిఖిల్ కామత్ తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోడీ బుధవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రానున్న కొద్ది సంవత్సరాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెూంమంత్రి అమిత్ షా కూడా పాల్గొన్నారు.

# విజయవాడ హైవేపై భారీ రద్దీ

హైదరాబాద్,జనవరి13
విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సంక్రాంతి పండక్కి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో జాతీయ రహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. తెలంగాణ కంటే..ఆంధ్రప్రదేశ్ లో సంక్రాంతి పండగ భారీ స్థాయిలో జరుపుకుంటారు. ఎక్కడున్న కుటుంబ సభ్యులు అందరూ.. ఈ పండక్కి కలుసుకుని ఘనంగా జరుపుకుంటారు. పండక్కి వచ్చే జనాలతో ఏపీ గ్రామాలు కలకళలాడుతాయి.

హైదరాబాద్ లో ఏపీ ప్రజలు పెద్ద సంఖ్యలోనే ఉంటారు. దీంతో పండక్కి సొంతూరుకు బయల్దేరి వెళ్తున్నారు. వరుసగా శుక్ర,శనివారాల్లోనూ నగరం నుంచి ఏపీకి వెళ్లే వాహనాలతో హైవేలపై వాహనాల రద్దీ నెలకొంది. దీంతో టోల్‌గేట్ల వద్ద పెద్ద ఎత్తున వాహనాలు బారులు తీరడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంక్రాంతి పండగ సెలవులు కావడంతో ప్రజలు సొంతవూర్లకు పయనమ వుతుండడ౦ తో హైదరాబాద్ ఖాళీ అవుతోంది సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భాగ్యనగరం నుంచి గ్రామాలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివెళ్లడంతో ఎక్కడికక్కడ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తాయి. దీనికితోడు ఉదయం నుంచి కురుస్తున్న వర్షం కారణంగా వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాలకు వేల సంఖ్యలో వెళ్తున్న వాహనాలతో రద్దీ వాతావరణం కనిపిస్తోంది.

దీంతో హైదరాబాద విజయ వాడ హైవేపై నల్గొండజిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ దగ్గర వరుసగా మూడ్రోజులుగా భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. కిలోమీటర్ల

మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగడంతో రద్దీ చాలా పెరిగిపోతుందని వాహనదారులు చెబుతు న్నారు. ఒకవైపు సొంత వాహనాలున్న వారు, మరోవైపు ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో ఆంధ్ర ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంది. శనివారం మకర సంక్రాంతిని కుటుంబసభ్యులతో జరుపుకోవాలని ఇళ్లకు పయనమ వుతున్నారు. ఈ నేపథ్యంలో ఓవైపు నగరం ఖాళీ అవుతుంటే.. పండక్కి గ్రామాలకు వెళ్లేవారితో టోల్ ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి.
హైదరాబాద్ –విజయవాడ జాతీయరహదారిపై అర్ధరాత్రి వరకు వాహనాల జాతర నెలకొంది. సంకాంత్రి సెలవులు రావడంతో.. హైదరా బాద్ నుంచి స్వగ్రామాలకు ప్రయాణి కులందరూ ఒకేసారి తరలివెళ్తున్నారు. రాజధాని నుంచి వచ్చే వాహనాలు యాదాద్రి భువనగిరిజిల్లా పంతంగి టోల్‌ప్లాజావద్ద బారులు తీరుతున్నాయి. ఖమ్మం,

భద్రాది, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, విజయవాడ, విజయనగరం, శ్రీకాకుళం వైపు వేళ్లే వాహనాలన్నీ ఈ టోల్ ప్లాజా మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. సాధారణ రోజుల్లో విజయవాడ వైపు వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. వీటిలో కార్లు అధికంగా ఉన్నాయి. వాహనచోదకులు టోల్ చెల్లించడానికి సుమారు అరగంటసేపు వేచిచూడాల్సి వచ్చింది. పోలీసులు జోక్యం చేసుకొని టోల్ చెల్లింపు కేంద్రాలను ఎక్కువగా తెరిపించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

## పల్లెకు బయలుదేరిన పట్టణ ప్రజలు

హైదరాబాద్,జనవరి13 సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ వాసులు సొంతూళ్లకు బయలుదేరారు. దీంతో నగరాలు ఖాళీ అవుతున్నాయి. ఈ క్రమంలో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో రద్దీగా మారింది. ప్రయాణికులు టికెట్ల కోసం గంటల తరబడి కౌంటర్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఈ నేపథ్యంలో రద్దీని తగ్గించేందుకు రైల్వే అధికారులు అదనంగా మరికొన్ని టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. అదనంగా కౌంటర్లను ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకుని వచ్చారు. అందుకుతగ్గట్లుగా సిబ్బందిని కూడా పెంచారు. రైల్వే స్టేషన్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రైల్వే పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు. రైళ్ల రాకపోకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రయాణికులకు తెలిపేందుకు అదనంగా మరికొంతమంది అధికారులను ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగకు ప్రజలు సొంత ఊర్లకు వెళుతుండడంతో హైదరాబాద్ ఖాళీ అవుతోంది. శుక్రవారం వేకువజామున కూడా వందలాది వాహనాల్లో పలువురు తమ సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం కూడా రద్దీ కొనసాగింది. యధావిదిగానే బస్సు స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో రద్దీ కనిపించింది. తెలంగాణ పల్లెలకు వెళ్లేవారు వివిధ రూట్లలో బయలు దేరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నగరవాసులు పల్లెబాట పడుతున్నారు. దీంతో పండుగకు ఊరెళ్లే ప్రయాణికులతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్ నుంచి ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై శనివారం వేకువ జామున భారీగా వాహనాలు నిలిచిపోయాయి. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు రెండు కిలో మీటరు మేర వాహనాలు నిలిచిపోయాయి. టోల్ ప్లాజా వద్ద పది గేట్లు తెరిచినా వాహనాల రద్దీ తగ్గలేదు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో టిక్కెట్లన్నీ బుకింగ్ అయ్యాయి. దూర ప్రాంత రెగ్యులర్ రైళ్లలో రెండు నెలల క్రితమే రిజర్వేషన్లు పూర్తవడంతో పాటు అదనపు ఛార్జీలతో నడిపే ప్రత్యేక రైళ్లలో సీట్లు నిండిపోయాయి. వీటిలో చాలా రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ పరిమితి కూడా దాటిపోయింది. బెర్తు, సీటు దొరక్కపోయినా.. నిల్చొనైనా వెళ్దామనుకున్నా టికెట్లు బుక్ చేసుకునే పరిస్థితి లేదు. దీంతో సంక్రాంతికి సొంతూరుకు వెళ్లడమెలా అని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. సికింద్రాబాద్ తోపాటు కాచిగూడ, నాంపల్లి స్టేషన్లు సంక్రాంతికి ఊళ్లకు వెళ్లే తెలుగు రాష్ట్రాల ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి.ం

## అమెరికా, బ్రిటన్ దాడులు.. హౌతీల కీలక వ్యాఖ్యలు



సనా: యెమెన్? రాజధాని సనాలోని తమ స్థావరాలపై అమెరికా,బ్రిటన్‌లు సంయుక్తంగా చేస్తున్న దాడులను హౌతీ మిలిటెంట్లు తేలిగ్గా కొట్టి పారేశారు. దాడుల ప్రభావం తమపై పెద్దగా లేదని, దాడుల్లో ఎవరూ గాయపడలేదని హౌతీ గ్రూపు సీనియర్ కమాండర్ మహ్మద్ అబ్దుల్ సలాం చెప్పాడు.అయితే దాడులకు మాత్రం తాము గట్టిగా బదులిస్తామని స్పష్టం చేశాడు.ఎర్ర సముద్రంలో నుంచి వెళ్లే ఇజ్రాయెల్‌తో సంబంధాలున్న అన్ని వాణిజ్య నౌకలపై తమ దాడులు కొనసాగుతాయని తెలిపాడు.?
బ్రిటన్‌తో కలిసి హౌతీలపై చేస్తున్న వైమానిక దాడులపై అమెరికా వివరాలు వెల్లడించింది. తాము ఇప్పటివరకు జరిపిన దాడుల కారణంగా హౌతీలు మళ్లీ డ్రోన్‌లు, మిసైళ్లతో ఇప్పట్లో నౌకలపై దాడి చేయకపోవచ్చని తెలిపింది. యెమెన్‌లో హౌతీలు డ్రోన్‌లు, మిసైళ్లు నిల్వ ఉంచిన స్థావరం తమ దాడుల్లో పూర్తిగా ధ్వంసమైనట్లు అమెరికా వెల్లడించింది.కాగా, హౌతీ సుప్రీం పొలిటికల్ కౌన్సిల్ మెంబర్ మహ్మద్ అలీ అల్ హౌతీ మాట్లాడుతూ యెమెన్‌పై అమెరికా దాడులను ఉగ్రవాదంతో పోల్చాడు. అమెరికా ఒక పెద్ద దయ్యమని మండిపడ్డాడు. యెమెన్‌లోని హౌతీ స్థావరాలపై శుక్రవారం ప్రారంభమైన అమెరికా, బ్రిటన్‌ల వైమానిక దాడులు ఇంకా కొనసాగుతున్నాయి.

## ఇండియా కూటమి చీఫ్‌గా మల్లికార్జున ఖర్గే..

### కన్వీనర్‌గా నితీష్?



న్యూఢిల్లీ: ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి చీఫ్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎంపికయ్యారు. ఇండియా కూటమికి చెందిన పార్టీల ముఖ్య నేతలు శనివారం వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కూటమిని మరింత బలోపేతం చేయడం, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భాగస్వామ్య పక్షాల మధ్య సీట్ల సర్దుబాటు, కూటమికి కన్వీనర్ నియామకం అంశాలపై వారు చర్చించారు. భాగస్వామ్య పక్షాల మధ్య నెలకొన్న అభిప్రాయ భేదాల పరిష్కారంపైనా సమావేశం దృష్టి సారించింది.కూటమి అధినేత ఎంపిక విషయంలో ప్రతిపక్ష నేతలంతా తీవ్ర చర్చలు జరిపి.. ఖర్గేను చైర్‌పర్సన్‌గా నియమిస్తూ నిర్ణయించారు. అయితే వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు విషయం ఇంకా తేలలేదు. సీట్ల పంపకాలపై నేతలు చర్చలు జరిపినప్పటికీ ఇంకా ఫైనల్ నిర్ణయం తీసుకోలేదు.కాగా కూటమి కన్వీనర్‌గా బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను నేతలు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అయితే అన్ని పార్టీలు ఏకీభవిస్తేనే తాను కన్వీనర్‌గా ఉంటానని నితీష్ స్పష్టం చేసినట్లు సమాచారం. వాస్తవానికి కూటమి అధ్యక్షుడి పదవికి నితీష్ పోటీలో ఉండగా... కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎవరైనా ఆ బాధ్యతలు చేపడితే బాగుంటుందని నేటి భేటీలో ఆయన కోరినట్లు సమాచారం. వేరే కార్యక్రమాల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఈ భేటీలో పాల్గొనలేదు. ఇదిలా ఉండగా లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కాంగ్రెస్‌తో సహా విపక్ష పార్టీలు ఏకమై ఇండియా కూటమిగా ఏర్పడిన విషయం తెలిసిందే.

## ముంబైలో భారీ అగ్ని ప్రమాదం..

### ఆరు అంతస్తుల్లో చెలరేగిన మంటలు



ముంబై: మహారాష్ట్ర రాజధాని ముంబైలో శనివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. డోంబివాలిలోని ఓ ఎత్తైన భవనంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. డోంబివాలి ఈస్ట్‌లోని లోధా పలావా టౌన్‌షిప్‌లోని కాసా అరేలియా భవనంలో ఈ ఘటన జరిగింది.భవనంలోని ఆరు అంతస్తుల్లో మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది.. సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. అయిదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది.భవనం నుంచి భారీ ఎత్తున మంటలు. దట్టమైన పొగలు వెలువుతున్న దృశ్యాలు నెట్టింట్లో చక్కర్లు కొడున్నాయి. అయితే రెస్క్యూ టీమ్‌లు అందరినీ సకాలంలో బయటకు తీసుకు రావడంతో.. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. కాగా అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు

## చంద్రబాబుకు పెనమలూరు సెగ..

### – బోడె ప్రసాద్ వర్గం ఆందోళన



విజయవాడ: టీడీపీ అధినేత చంద్రబాబుకు విజయవాడలో నిరసన సెగ తగిలింది. మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వర్గం చంద్రబాబు కాన్వాయ్ వైపు దూసుకొచ్చింది.బోడె ప్రసాద్‌కే పెనమలూరు టికెట్ ఇవ్వాలని ఆయన మద్దతుదారులు నినాదాలు చేశారు. ఇసుక కుంభకోణం కేసులో పూచీకత్తులు సమర్పించడానికి తడిగడప సీఐఈడీ కార్యాలయానికి చంద్రబాబు వచ్చిన సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుంది.పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి టీడీపీలో చేరిక నేపథ్యంలో ఆయనకు వ్యతిరేకంగా బోడె ప్రసాద్ వర్గం ఆందోళన చేపట్టింది. నిరసనకారులను అడ్డుకోవడం పోలీసుల వల్ల కూడా కాలేకపోయింది. దీంతో పోలీసులు ఏర్పాట్లు చేసిన బారికేడ్లను సైతం తోసేసి ఫ్లకార్డులతో బాబు వైపు దూసుకొచ్చారు. కాగా ఇసుక పాలసీ కేసుతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు, మద్యం పాలసీ కేసులో బాబుకు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ?

## హైదరాబాద్‌లో నకిలీ మైసూర్ శాండల్ సబ్బుల తయారీ ముఠా అరెస్టు



హైదరాబాద్: నకిలీ మైసూర్ శాండల్ సబ్బులను తయారు చేసి విక్రయిస్తున్న ముఠాను మలక్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. పక్కా సమాచారంతో సోదాలు నిర్వహించి నకిలీ ఉత్పత్తులతోపాటు దాదాపు రూ.2 కోట్ల విలువైన తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన రాకేశ్ జైన్, మహావీర్ జైన్‌లను నిందితులుగా గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కర్ణాటక ప్రభుత్వానికి చెందిన కేఎస్‌డీఎల్ సంస్థకు మైసూర్ శాండల్ సబ్బులపై పేటెంట్ హక్కులు ఉన్నాయి.

హైదరాబాద్ కేంద్రంగా నకిలీ మైసూర్ శాండల్ సబ్బులు మార్కెట్‌లోకి వస్తున్నట్లు కొన్ని రోజుల క్రితం కర్ణాటక పరిశ్రమల శాఖ మంత్రి, కేఎస్‌డీఎల్ ఛైర్మన్ ఎం.బి. పాటిల్‌కు సమాచారం అందింది. దీనిపై తెలంగాణ అధికారులకు సమాచారం ఇవ్వడంతోనే తాజాగా దాడులు జరిగినట్లు తెలుస్తోంది.

## కృష్ణా జిల్లాలోనూ పందాల జోరు

విజయవాడ,జనవరి13: సంక్రాంతి పండుగ సందర్భంగా కృష్ణా జిల్లాలో కోడి పందేలు జోరుగా సాగనున్నాయి. గతేడాది లాగే ఈ యేడు కూడా పందాలకు సిద్ధం అవుతున్నారు. గుడివాడ, పామర్రు నియోజకవర్గాల్లో పెద్దయెత్తున పందేలు నిర్వహిస్తున్నారు. స్థానిక నేతలే పందాలను ప్రోత్సహిస్తున్నారని సమాచారం. గుడ్లవల్లేరు, కొమరవోలు, ముద్వ మండలాల్లో కోడిపందేలు ఏటా జోరుగా కొనసాగుతాయి. అలాగే విజయవాడ తూర్పు, గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల్లో జోరుగా కోడిపందేలు జరగుతాయి. దీంతో ఎక్కడ చూసినా జనసందోహమే కనబడుతోంది. కోడి పందేలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దీంతో ఆ గ్రామాల్లో ఎటుచూసినా పండుగ వాతావరణమే కనిపిస్తోంది.

## పల్లెల్లో రంగవల్లుల కాంతులు

### – పోటీపడి ముగ్గులు వేస్తున్న మహిళలు

రాజమండ్రి,జనవరి13 రంగవల్లులతో ఆహ్వానం పలికే మన సంప్రదాయ సాంస్కృతిక వారసత్వ సంక్రాంతి అన్నట్లుగా పల్లెల్లో సంక్రాంతి సందడి కానవస్తోంది. ఇప్పటికే చాలాచోట్ల గ్రామాల్లో సందడి కనిపిస్తోంది. రంగవల్లులు సరికొత్త తరహాలో దర్శనమిస్తున్నాయి. అయితే కాలానుగుణంగా సంప్రదాయ సాంస్కృతిక సంక్రాంతి కనుమరుగవుతున్నా పల్లెల్లో మాత్రం సందడి తగ్గడం లేదు. సంస్కృతిని
గుర్తుచేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా సంక్రాంతి ఉత్సవాలు జరుగతాయి. సంక్రాంతిని సంప్రదాయంగా జరుపుకోవాలన్న ఆకాంక్ష ప్రజల్లో కానవస్తోంది. గత రెండేళ్లుగా కరోనాతో అవస్థలు పడ్డవారు ఇప్పుడు జాగ్రత్తలతో జరుపుకోవడానికి గ్రామాలకు చేరుకున్నారు. సంక్రాంతి వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయంగా జరుపుకోవాలని పల్లెవాసులు ఆశిస్తు న్నారు. సంక్రాంతి వేడుకలలో భాగంగా శుక్రవారం భోగిమంటలు వెలిగించి వేడుకలను ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. పల్లెల్లో రంగవల్లులతో సుందరంగా తీర్థిదిద్దారు. సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఈ పోటీలలో పాల్గొని రంగ వల్లులను తీర్చిదిద్దారు. పోటాపోటీగా ముగ్గులుపెట్టారు. ప్రతియేటా సంక్రాంతిని పురష్కరించుకుని రంగవల్లుల పోటీలు నిర్వహిస్తూ సంప్రదా యాన్ని కొనసాగిస్తున్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు ముగ్గులు ప్రతీకలుగా చూస్తారు. మరోవైపు సంక్రాంతి పండుగల్లో సంప్రదాయ క్రీడలైన వాలీబాల్, కబడ్డీ, ముగ్గుల పోటీలు జరుపుకోవాలని పెద్దలు సూచిస్తున్నారు. ఈసందర్భంగా హరిదాసు కీర్తనలు, డూడూ బసవన్నలు, బొమ్మల కొలువులు అందర్నీ అలరించాయి.

## 'కన్వీనర్' నియామకానికి కంగారెందుకు?: శరద్ పవార్



ముంబయి: కన్వీనర్ నియామకం విషయంలో 'ఇండియా' కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్ స్పష్టం చేశారు.కన్వీనర్ ఎవరన్నది ఎన్నికలకు ముందే చెప్పాల్సిన అవసరం లేదన్నారు. సాధారణ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతనైనా ఎన్నుకోవచ్చని చెప్పారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో విపక్ష కూటమి నేతలు శనివారం వర్చువల్‌గా సమావేశమయ్యారు. 'ఇండియా' కూటమి ఛైర్‌పర్సన్‌గా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఎన్నుకున్నట్లు తెలుస్తోంది.
ఈ క్రమంలోనే 'కన్వీనర్ ఎవరు?' అనే ప్ర శ్న తలెత్తినప్పుడు.. కొందరు నేతలు బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ పేరును ప్రస్తావించినట్లు సమాచారం. దీనిపై ఏకాభిప్రాయం రాకపోవడంతో.. ఎన్నికలు ముగిసిన తర్వాత కూటమిలోని పార్టీ ముఖ్య నేతలంతా సమావేశమై కన్వీనర్‌ను ఎన్నుకోవాలని నిర్ణయించినట్లు కూటమి వర్గాలు వెల్లడించాయి. అభ్యర్థులు, సీట్ల పంపిణీపై త్వరలోనే చర్చిస్తామన్నారు.
మహారాష్ట్రలో ఏయే పార్టీకి ఎన్నెన్ని సీట్లు ఇవ్వాలన్న దానిపై చర్చ కొనసాగుతోందని, దీనిపై ఎ?సమావేశానికి ఉద్ధవ్ డుమ్మా!ఇండియా కూటమి వర్చువల్ సమావేశానికి శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్‌ఠాక్రే గైర్హాజరయ్యారు. దీనిని అపార్థం చేసుకోవాల్సిన అవసరం లేదని, ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటంతో సమావేశానికి హాజరుకాలేకపోయానని ఆయన మీడియాకు వివరించారు.

# రోడ్డు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాయపర్తి మండలం మహబూబ్ నగర్ గ్రామంలోని పట్టా భూమిలో ఎలాంటి సమాచారం లేకుండా రోడ్డు వేశారని శనివారం భాదితులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే సయ్యద్ యాకుబ్ పాషా, సయ్యద్ నూరుద్దీన్, సయ్యద్ ఫయాజ్, మహమ్మద్ మోయినుద్దీన్ లకు పూర్వీకుల నుండి సంక్రమించిన పట్టా భూమిలో కాంట్రాక్టర్ తనదైన శైలిలో రోడ్డును వేసినట్లు తెలుపుతున్నారు. పట్టాభూమి సర్వే నెంబర్ 157,158,163 లో 59 ఎకరాల 39 గుంటల భూమి ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయం చేస్తూ, జీవనం సాగించే వారు కొంత కాలం వృత్తి పరంగా వేరే ప్రాంతాలకు వెళ్ళడం జరిగిందంటున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు రాజకీయ నాయకులు అండదండలతో వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ భూమిలో రోడ్డు నిర్మాణం చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది గ్రామస్తులు, రాజకీయ నాయకులు అధికారులతో కుమ్మక్కై తమకు రైతు బందు రాకుండా అడ్డు పడుతున్నారని వాపోయారు. తమ భూమిలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రోడ్డు నిర్మాణం చేసిన సదరు కాంట్రాక్టర్ పై అధికారులు చర్యలు తీసుకుని వారికి న్యాయం చేయాలని భాదితులు వేడుకుంటున్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



సంగెం, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో వేల్పుల చేరాలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతుని కుటుంబాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చేరాలు పార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. వారి వెంట మండల ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన తేజశ్రీ



నర్సంపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఇటీవల హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఖేలో ఇండియా కబడ్డీ సెలక్షన్స్ జరిగాయి. నర్సంపేట ఆర్టీసీ డిపోకి చెందిన కండక్టర్ సంధ్య కూతురు తేజశ్రీ ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరుపున కబడ్డీ పోటీలో పాల్గొన్నారు. పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆమె తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయికి ఎన్నికైనట్లు నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు తెలిపారు.

పరకాల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ, తరగతి చదువుతున్న ఆర్టీసి కండక్టర్ కూతురు తేజశ్రీ ఈ నెల 18 నుండి 21 వరకు చెన్నైలో జరగబోయే ఖేలో ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో సెలెక్ట్ అయినందుకు ఇటు డిపో ఉద్యోగులు, అటు ఎల్గూరు రంగంపేట గ్రామస్థులు ఆమెను అభినందిస్తున్నారు.

## ఐనవోలు మల్లన్న దేవాలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



ఐనవోలు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో ఒకటైన ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయంలో శనివారం స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిస్థితులను పర్యవేక్షించారు. జాతరలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనునిత్యం జాతర పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా అన్ని రకాల చర్యలు చేపట్టామని తెలిపారు. అనంతరం ఆర్టీసీ వారు ఏర్పాటు చేసిన జాతర స్పెషల్ ప్రయాణ ప్రాంగణాన్ని ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు, వికలాంగులకు ప్రయాణ ప్రాంగణం నుంచి ఆలయం వరకు వచ్చేందుకు ఉచిత వాహనాల ఏర్పాటును ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపులను సందర్శించారు. వివిధ శాఖల అధికారులకు, పోలీస్ శాఖకు తగు సలహాలు, సూచనలు చేశారు. జాతర సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశానుసారం 13, 14, 15 తేదీల్లో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల అనంతరం ఈనెల 18వ తేదీన ఉత్సవ కమిటీ సభ్యులను తొలగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో నాగేశ్వర్ రావు, నూతన కమిటీ ధర్మకర్తలు, ఆర్డిఓ, ఎమ్మార్వో, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



సంగెం, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పల్లార్గూడ గ్రామంలో సంక్రాంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగెం ఎస్సై భరత్, పల్లార్గూడ గ్రామ సర్పంచ్ కక్కర్ల కుమారస్వామి, విధాత స్కూల్ కరస్పాండెంట్ సింగారపు లక్ష్మణ్ హాజరై ముగ్గుల పోటీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 140 మంది మహిళలు పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ పోటీలలో పాల్గొన్న వారికి బహుమతి ప్రధానోత్సవం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా ఉంటుందని ఉత్సవ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కమిటీ సభ్యులను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ తప్పేట్ల రమేష్, శ్రీ కక్కెర్ల సదానందం, పోడేటి బాబు, తీటీ రాములు, బొమ్మలరాజు భరత్, శ్రీగులో కిషన్ నాయక్, గుగులోత్ సమ్మయ్య, పోశాల రజనీకాంత్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విధాత స్కూల్, శ్రీరత్న స్కూల్ ఉపాధ్యాయిని బృందం న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## ఇందిరమ్మ కాలనీ రోడ్లు డ్రైనేజీలు పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: హనుమకొండ 2వ డివిజన్ (గుండ్లసింగారం) ఇందిరమ్మ కాలనీలోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, కమిటిహాల్, స్మశానవాటిక వంటి సమస్యలపై స్మార్ట్ సిటీ ఫండ్స్ తో శాశ్వత పరిష్కార దిశగా తీసుకెళ్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం భవాని దేవి, హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు పట్టించుకోకపోవడం వల్లే కాలనీలు వివక్షకు గురైనాయని అన్నారు. వారి వెంట ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం వర్ధన్నపేట అధ్యక్షుడి ఎన్నిక



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం వర్ధన్నపేట అధ్యక్షుడిగా కొత్తపల్లి రవీందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శనివారం జిల్లా కమిటీ అధ్యక్షులు ఎల్ సంతోష్ ఓ ప్రకటనలో తెలిపారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నికల అధికారులు ఎర్ర శ్రీనివాస్, వెంకట్రావుల సమక్షంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల 4వ తరగతి ఉద్యోగులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్ధన్నపేట సమితి అధ్యక్షుడిగా కొత్తపల్లి రవీందర్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎండి జావేద్, ఉపాధ్యక్షుడిగా కంచర్ల ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శిగా మునుగుంట్ల వెంకటేశ్వర్లు, కోశాధికారియ ఫైండ్ల రాజు, సహాయ కార్యదర్శిగా బోలే షావలి, కో ఆప్షన్ సభ్యులుగా జి సుమన్, శోభ , మహిళా విభాగం సమితి అధ్యక్షురాలుగా అరుణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు మహబూబాలీ, జిల్లా కమిటీ కోశాధికారి ఏ కుమారస్వామి, రహమత్ బాయ్, పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు చంద్రకళ, సుమలత, అరుణ, గౌసియా బేగం, పి. స్వప్న, రాహిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి రక్తదానం క్యాంప్



సంగెం, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మండలంలోని కుంటపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను నిలబెడుతుందన్నారు. రక్తదాన శిబిరానికి చేరుకుని రక్తదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావటి వెంకటయ్య, యార బాలకృష్ణ, చిర్ర రాజ్ కుమార్, పెల్లి పురుషోత్తం రెడ్డి, బొమ్మల శంకర్, సుమన్ పోడేటి ప్రశాంత్, చిర్ర సాంబరాజు, చిర్ర ప్రేమ్ కుమార్, చిర్ర శేషు కుమార్, గుగులోతు వెంకన్న నాయక్, చిర్ర ప్రకాష్, చిర్ర మొగిలి, మంద శ్రావణ్, కుంటపల్లి గ్రామానికి చెందిన యువకులు, వివిధ గ్రామాల యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: నర్సంపేట మండలం గుంటూరుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

**- అక్కడికక్కడే మృతి చెందిన ఇద్దరు యువకులు**

ములుగు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తాడ్వాయి మండలం నాంపల్లి, బంజారా ఎల్లాపూర్ గ్రామాల మధ్య మూలమలుపు వద్ద శనివారం ప్రమాదవశాత్తు అదుపుతప్పిన ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొట్టిన ఘటన చోటు చేసుకుంది

జరిగిన ప్రమాదంలో ప్రయాణం చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు యువకులు చెబుతున్నారు. మృతులు హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాకకు చెందిన పోతుగంటి వంశీ (23), వెల్తూరి పవన్ (22) గా స్థానికులు గుర్తిస్తున్నారు.

ఆదివారం
14 జనవరి 2024
జర్నలిస్ట్ వార్త

# సంపాదకీయం

## ఊరంతా సంక్రాంతి

సంక్రాంతితో పల్లెల్లో జనాల రాకతో కళకళలాడుతున్నాయి. ఎపిలోని పల్లెల్లో ఆడపడచుల రాకతో పల్లెల్లో సందడి వాతావవరణం నెలకొంది. ఈ క్రమంలో ఇంకా కొందరు తమ స్వస్థలాలకు వెడుతూనే ఉన్నారు. జిల్లాల్లో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. ఊరూరా ఆకట్టుకునే ముగ్గలు...గ్రామాల్లో గంగిరెద్దుల సందడి...పిండివంటల వాసనలు పల్లెల్లో ప్రకృతి అందాలు మత్తెక్కించేలా ఉన్నాయి. పండుగకు తోడుగా వరుస సెలవులు రావడంతో ప్రజలంతా తమ స్వస్థలాలకు బయలుదేరారు. పండగవేళ సొంతూరులో ఉండాలన్న ఆనందంలో ప్రజలంతా బయలుదేరడంతో నగరాలు ఖాళీ అవుతున్నాయి. ఇప్పటికే విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చారు. దాదాపుగా అందరూ సెలవుల్లో ఉన్నట్లుగానే ఉన్నారు. భోగి,. సంక్రాంతి,కనుమ రోజులు వరుసగా సెలవులు రావడంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు మూడు రోజులు వరుసగా సెలవులు కలిసి వస్తున్నాయి. సంక్రాంతి పండుగకు ఇంటికి వెళ్లి వచ్చేందుకు సెలవులు అనువుగా ఉండడంతో.. అంతా ఊరి బాట పట్టారు.. గతానికి భిన్నంగా ఉభయతెలుగు రాష్ట్రాల్లో ఆర్టీసీ ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా సర్వీసులు నడుపుతోంది. తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణం కలసి వస్తోంది. అయితే ప్రైవేట్ ట్రావెల్స్ వాళ్లు ఛార్జీల పేరుతో దోపిడీకి పాల్పడడం మాత్రం ఆగలేదు. ఇదే అదనుగా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఇకపోతే ప్రైవేట్ విమానాల ఛార్జీలు కూడా ఆకాశాన్నం టాయి. హైదరాబాద్ నుంచి రాజమండ్రి, విజయవాడ, విశాఖ పట్టణం వెళ్లాలనుకున్న వారికి చుక్కలు చూపిస్తున్నారు. భోగి, మకర, కనుమ సంక్రాంతి పండుగల సందర్భంగా కళాశాలలు, పాఠశాలలకు ప్రభుత్వం ఐదు రోజుల పాటు సెలవులు ప్రకటించింది. , ఆది,సోమవారాలు పండగ కావడంతో సెలవులు పోయాయాన్న బాధలో ఉద్యోగులు ఉన్నారు.

హైదరాబాద్‌లో ఉద్యోగ రీత్యా స్థిర నివాసం ఉంటున్న వారు, ఉన్నత విద్య అభ్యసించేందుకు హైదరాబాద్ లో ఉంటున్న యువతీ యువకులు పండుగల సందర్భంగా తమ స్వస్థలాలకు చేరుకుంటున్నారు. ఈ సందర్భం గా హైదరాబాద్‌లో బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. పండుగకు పది రోజుల ముందుగానే రిజర్వేషన్లు చేసుకున్నారు. బస్సుల్లో సీట్లు దొరకక ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తుండగా.. ఇదే అదనుగా భావించి ప్రైవేట్ ట్రావెల్స్ వారు ఇష్టానుసారంగా టికెట్ రేట్లు పెంచి ప్రయాణికుల నుంచి డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు గుంటూరు, కాకినాడ, నెల్లూరు,విశాఖ,శ్రీకాకుళం తదితర ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నారు. డిపోల పరిధిలో ఆయా గ్రామాలకు ప్రయాణికులను తరలించేందుకు బస్సులను సిద్ధంగా ఉంచామని.. ప్రయాణికుల రద్దీని బట్టి అప్పటికప్పుడు బస్సు సమకూరుస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రజల ఆదుర్దాను ప్రైవేటు ట్రావెల్స్‌వారు తమకు అనుకూలంగా మార్చుకొని భారీ ఎత్తున దోపిడీ చేస్తున్నారు. కొన్ని రూట్లలో టిక్కెట్ కంటే మూడు రెట్లు ధరలు పెంచేశారు. నలుగురు సభ్యులు ఉన్న కుటుంబం పండుగకు వూరు వెళ్లి రావాలంటే ఖర్చు తడిసి మోపెడవుతోంది. విశాఖపట్నం లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాంటే రాను పోను బస్సుల్లో రూ.15వేల వరకు వదిలించుకోవాల్సిందే. చాలీచాలని వేతనాలతో నగరంలో బతికే చాలా కుటుంబాలు ఈ టిక్కెట్ల ధరలు భరించలేక అసలు సంక్రాంతికి ఊరెళ్లడం మానుకు నే పరిస్థితి నెలకొంది. అటు రాయలసీమ జిల్లాలకు వెళ్లాలన్నా ఇదే తీరు. అడ్డగోలుగా భారీ ఎత్తున ధరలు పెంచినా సరే నియంత్రించే వారు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. మూడు నాలుగురోజుల నుంచే తమ దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులు వేసినా సరిపోని పరిస్థితి ఏర్పడింది. దీంతో పలు ప్రైవేటు ట్రావెల్స్ అడ్డగోలుగా ధరలు పెంచడం సామాన్య ప్రయాణికులకు పెనుభారంగా మారింది. చాలామంది ట్రావెల్స్ నిర్వాహకులు సీట్లను బ్లాక్ చేసి మూడింతలు, నాలుగింతల ధరలకు విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో బస్సుల టిక్కెట్లు విక్రయించే పోర్టళ్లకు ఎలాంటి నియంత్రణ ఉండటం లేదు. అప్పటికప్పుడు ఇవి అడ్డగోలుగా ధరలు పెంచి విక్రయిస్తున్నాయి. వారాంతం కోసం ముందే పెద్దఎత్తున టిక్కెట్ల ధరలు పెంచి సీట్లను విక్రయించడానికి పక్కా ప్రణాళిక రూపకల్పన జరిగిపోయింది. బహిరంగంగా దోపిడీ చేస్తున్నా సరే.. సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్లైనా లేకపోవడం గమనార్హం. భారీ ఎత్తున ధరలు పెంచినా సరే నియంత్రించే వారు లేకపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రైవేటు ట్రావెల్స్‌కు బాగా కలిసొచ్చినట్లైంది. జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులంతా గురువారమే స్వగ్రామాలు, ప్రాంతాలకు బయలు దేరారు. దీంతో ప్రధాన రాహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. మసంక్రాతి పండుగ సందర్భంగా ప్రజలను వివిధ ప్రాంతాలకు తరలించేందుకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు డిపోల వారీగా అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. జిల్లాలకు చెందిన బస్సులు హైదరాబాద్ నుంచి ఆంధ్రాప్రాంతానికి కూడా నడుపుతున్నారు. కాకినాడ, కడప, అనంతపురం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, రాజోలు ప్రాంతాలకు నడుపుతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు ఈ బస్సుల్లో తమ స్వస్థలాలకు వచ్చేందుకు వీలుగా ఉండనున్నాయి.

# గోదాదేవికి కళ్యాణోత్సవాలు

### ఆండాళ్ పాశురాలే తిరుప్పావై ప్రవచనాలు - ముగియనున్న ధనుర్మాసోత్సవాలు

శ్రీరంగం,జనవరి13: ధనుర్మాస ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. ఆలయాల్లో నేడు గోదా కళ్యాణాలు విరివిగా జరుగుతాయి. శ్రీరంగంలో గోదా కళ్యాణానికి ఉన్నప్రత్యేకతే వేరు ఇక్కడ శనివారం గోదా కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. శ్రీ వెల్లిపుత్తూరు పట్టణంలో విష్ణుచిత్తుడనే మహాభక్తుడి కుమార్తె శ్రీఆండాళ్. తల్లిదండ్రులు పెట్టిన నామం గోదా. ఆమె అయోనిజ. శ్రీకృష్ణుడంటే అపరిమితమైన భక్తి. ఎంతలా అంటే భగవానుడి కోసం గుచ్చిన మాలికలు– ఆయనకు తగినట్లు ఉన్నాయా? లేదా? అనే సందేహంతో ముందు తాను ధరించి చూసేది. ఒక రోజు విష్ణుచిత్తుడు ఆమెను భగవత్‌మాలలు ధరించి ఉన్నప్పుడు చూశాడు. తీవ్ర ఆగ్రహంతో ఆమెను దండించాడు. పెరుమాళ్లకు ఆ హారాలను పంపలేదు. ఆ రోజు రాత్రి స్వామి స్వయంగా విష్ణుచిత్తుడి కలలోకి వచ్చి, శ్రీఆండాళ్ ధరించిన మాలికలను పంపమని ఆజ్ఞాపించాడు. సాక్షాత్తు నారాయ ణుడినే రక్షించటానికి ప్రయత్నించిన తల్లి కాబట్టి ఆమె శ్రీఆం డాళ్ అయింది. భగవంతుడిని పొందటానికి రేపల్లెలో గోపికలు చేసిన శ్రీ కాత్యాయనీ వ్రతాన్ని అనుసరిస్తూ 30 రోజులు శ్రీఆండాళ్ ఒక వ్రతాన్ని ఆచరించింది. రోజుకొక పాటను ఆశువుగా స్వామి ముందు గానం చేసింది. తన ఊరే గోకుల ముగా, తోటివారంతా గోపీజన ముగా, స్వామి మందిరం నందనందుని భవంతిగా, తానే గోపెమ్మగా గోదా చేసిన నాదస్తుతిలోంచి వచ్చినవే పాశురాలు. ఇలా ధనుర్మాసంలో ప్రతి వైష్ణవాలయంలో పాశురాలను రోజు పఠిస్తూ పూజించి చిరకు గోదా కళ్యాణంతో ముగిస్తారు. కొన్నిచోట్ల భోగిరోజు, మరికొన్నిచోట్ల మకర సంక్రాంతి రోజు గోదా కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో ధనుర్మాసోత్సవాలు ముగుస్తాయి. గోపికా బాలికలను లేపుతూ గోదాదేవి కృష్ణుడి అంతఃస్వరూపాన్ని వివరిస్తోంది. నువ్వు తప్ప మిగిలినవారందరూ స్వామి సేవకై సిద్ధపడు తున్నారు.. అని తొందరపెడుతుంది. రోజుకో పాశురంలో గోపిక అనేక విషయాలను వివరిస్తూ వస్తుంటుంది. ఆమె ఒక అలౌకికమైన స్థితిలో ఉంటుంది. కృష్ణుడి కూడా స్పందించదు. పరమయోగులకు మాత్రమే సాధ్యమయిన అలాంటి అలౌకిక స్థితిని పొందిన ఆ గోపికను నిద్ర లేవమని గోదాదేవి ప్రార్థిస్తుంది. జీవిత రహస్యాలను వివరిస్తూ– లోక విలక్షణమైన సాత్విక నిద్ర నుంచి గోపికను లేవమని గోదా దేవి ప్రార్థిస్తుంది. గోదా తొలి పాశురంలో గొల్లపడుచులకు వ్రతం గురించి వివరిస్తుంది. మార్గశిర మాసంలో యశోదమ్మ ముద్దుల తనయుడి ప్రేమను పొందటానికి అనువైన కాలమని విశదీకరిస్తుంది. రెండో పాశురంలో శ్రీకృష్ణుడి పరివారమెవరో పేర్కొంటోంది. నల్లనయ్యను పొందాలనుకున్నవారంతా ఈ వ్రతానుష్ఠానానికి యోగ్యులే. గొల్లతనం, స్త్రీత్వం, యవ్వనం, సంపదలనే భావనలేమిటో రెండో పాశురంలో శ్రీఆండాళ్ చెబుతుంది. గొల్లతనమంటే నారాయణుడు మనకిచ్చిన లక్షణాలు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా ప్రవర్తించటం శ్రీకృష్ణుడి సేవకు అంకితం కావటం యవ్వనం. శ్రీకృష్ణాగ్రహం తప్ప వేరేమి కోరకపోవటం సంపద. ఇవి ఉన్నవారంతా శ్రీకృష్ణపరివారమే. ఇక మూడో పాశురంలో వ్రతం చేయటం వల్ల కలిగే లాభాలను వివరిస్తుంది. ఈ వ్రతం వల్ల దేహాత్మాభిమానం, స్వాతంత్య భావన, పరదాస్యం, స్వరక్షణ స్వాన్వయము, బంధులోలత, విషయవిలాసాలనే ఆరు దోషాలు తొలగిపోతాయి. జ్ఞానమనే పంట పండుతుంది. నాలుగో పాశురంలో నారాయణుడికి ప్రణమిల్లే వరుణదేవుడిని వానలు కురిపించమని అభ్యర్థిస్తుంది. ఐదవ పాశురంలో అర్చామూర్తిని ఎలా పిలవాలో, ఎంతవాడై ఆలయాలల్లోకి వస్తాడో, ఏ పేర్లతో కీర్తిస్తే మన సకల పాపరాశిని పటాపంచలు చేస్తాడో, సమస్త పుణ్య ఫలాలు ప్రసాదిస్తాడో బహిర్గతం చేస్తుంది.

# ఆళ్వారుల్లో గోదాదేవీ ఒకరు

### పన్నిద్దరాళ్వారుల్లో ఆమెది ప్రత్యేకస్థానం

తిరుమల,జనవరి13 : ఆళ్వారులు అనగా భగవత్ సేవలో నిమగ్నమై సేవచేస్తున్న వారని అర్థం. ఆళ్వారులు పన్నెండు మంది, వీరినే 'పన్నిద్ధాళ్వారుల'ని కూడా అంటారు. వీరిలో అన్ని కులాల వారు ఉన్నారు. ఏ కులము వారైనా.. వారి భక్తి మార్గానికి, పాండిత్యానికి ప్రజలు వశులైనారు. వీరిలో ఒక మహిళ కూడా ఉన్నారు. ఆమె పేరే ఆండాళ్ లేదా గోదాదేవి. ఆమె గానం చేసిందే తిరుప్పావై. గోదాదేవి కూడా ఆళ్వార్‌గా ప్రసిద్ధిచెందారు. ఆమె పరమభక్తురాలు. రంగనాధుడిని తన భర్తగా ఎంచుకుని అతడినే వివాహంచేసుకుని భగవంతుడి సేవలో లీనమయ్యింది. శ్రీరంగనాథుని రూపరేఖా విలాసాలను తండ్రి ద్వారా విన్న ఆండాళ్.. ఆ స్వామినే తన ప్రాణనాథునిగా పొందాలని నిశ్చయించుకుంది. ద్వాపర యుగంలో.. గోపికలు శ్రీ కృష్ణునిపై భక్తితో, అతడినే భర్తగా పొందదలచి 'కాత్యాయనీ వ్రతం' చేసి తరించారు. గోదాదేవి కూడా అదే వ్రతాన్ని కృష్ణుడిని భర్తగా పొందదలచి, శ్రీవిల్లి పుత్తూరునే గోకులంగా, తోటి చెలికత్తెలను గోపికలుగా, తనూ ఒక గోపికగా, అక్కడి రంగనాథుడినే తన నాథుడిగా భావించి మార్గశీర్షమాసంలో.. ముప్ఫయ్ రోజులు.. నిత్యం ఒక పాశురం ను స్వామికి నివేదించి వ్రతసమాప్తి చేసింది. చివరి రోజున 'భోగి పండు'గ నాడు ఆండాళ్ శ్రీరంగనాథునితో వివాహం జరుగుతుంది. ఈ తిరుప్పావై గ్రంథం సర్వవేదాలకు మూలం అంటారు. ఆండాళ్ భూదేవి అవతారమని అంటారు. ఆండాళ్ రచించిన 'తిరుప్పావై' వ్రతగ్రంథం తర్వాత రచించిన మరో గ్రంథం 'నాచ్చియార్ తిరుమొళి'. 'తిరుప్పావై' వ్రతం అయ్యాక పాండ్యదేశం రాజైన వల్లభరాములకు శ్రీరంగనాథుడు దర్శనమిచ్చి, ఆండాళ్‌ను తన వద్దకు తీసుకొచ్చి వివాహం చేయమని ఆదేశించాడు. శ్రీరంగం వెళ్లి కల్యాణం జరిగే లోపు ఆండాళ్ అనుభవించిన 'ఆర్తి' వాక్‌రూపంలో బయటకు వచ్చి 'నాచ్చియార్ తిరుమొళి' గ్రంథంగా అవతరించింది. క్రీశ 776 నలనామ సంవత్సర కర్కాటక ఆషాఢ మాసంలో పూర్వ ఫలణీ నక్షత్రయుక్త శఖసమయాన దొరికింది. ఆండాళ్ అయోనిజ. ఆమె విష్ణు చిత్తులకు తులసీవనంలో లభించింది. విష్ణు చిత్తులకు 'పెరియాళ్వారు', భట్టినాథులు అనే నామాంతరాలు ఉన్నాయి. వీరు శ్రీవిల్లి పుత్తూరు లో ఉన్న వటపత్రశాయికి, నిత్యం పుష్పమాలికలను సమర్పించేవారు. భగవానుడి సేవలో తరించేవారు. ఓ రోజు తులసివనంలో యజ్ఞవాటిక కోసం తవ్వుతుండగా.. ఒక బాలిక కనిపించింది. వీరికి సంతానం లేకపోవడం వల్ల ఆ బాలికను అల్లారు ముద్దుగా పెంచి 'కోదై' (పూలదండ) అనే పేరుతో పిలిచేవారు. ఆమె చిన్నప్పటి నుంచి భగవంతుని పట్ల అచంచలమైన భక్తివిశ్వాసాలు కలిగి ఉండేది. విష్ణు చిత్తులు వటపత్రశాయికి సమర్పించే పుష్పమాలికలను తాను ధరించాలనే కోరిక ఆండాళ్ మనసులో కలిగింది. ఆ మాలికలను ఎవరికీ తెలియకుండా తన శిరస్సున అలంకరించుకుని, తన ప్రతి రూపాన్ని నూతినీటిలో చూసి ఆనందించేది. ఓ రోజు విష్ణుచిత్తులు పూల మాలికలను ఆలయానికి తీసుకెళ్తుండగా అందులో తల వెంట్రుకలను చూశారు. అనుమానం వచ్చి ఆండాళ్‌ను అడుగగా, ఆమె తన తప్పు ఒప్పుకుంది. పుష్పమాలికలను స్వామికి సమర్పించలేక ఎంతో బాధపడ్డారు. ఆ రాత్రే విష్ణుచిత్తుల వారికి స్వామి కలలో కనిపించి 'రోజూ నీవు తెచ్చిన పుష్పమాలికలు నీ కుమార్తె ధరించినవే, వాటిని నేను అత్యంత ప్రీతితో స్వీకరిస్తున్నాను. ఆమె ధరించిన మాలికలనే తీసుకొని రావాలని' ఆదేశించారు. ఆనాటి నుంచి ఆండాళ్‌దేవికి 'శూడికోడ త్తనాచ్చి యార్' (ఆముక్తమాల్యద), 'గోదాదేవి' అనే పేర్లు కలిగాయి.

# భోగిమంటల ప్రత్యేకతే వేరు

### భోగిభాగ్యాల కోసం ప్రత్యేక పూజలు

విజయవాడ,జనవరి13 మన సంస్కృతిలో ప్రతి పండుగ సారాంశం ఇతరుల మేలు కోరడమే. పంటలు ఇళ్లకు చేరే కాలంలో వచ్చే సంక్రాంతి కూడా అలాంటిదే. రైతులు తమ పొలంలో పని చేసిన కూలీలకు, అవసరార్థులకు తోచినంత ధాన్యం ఆత్మీయంగా దానం చేస్తారు. ఈ సయయంలోనే ఊరూరా తిరిగే హరిదాసులు, గంగిరెద్దులవాళ్లు,

బుడబుక్క లవాళ్ల కూ ఎంతో కొంత సమర్పించుక ంటారు. సంక్రాంతి సంబరం నాలుగు రోజుల పాటు కొనసాగుతుంది. తొలిరోజు భోగి, రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ, నాలుగో రోజు ముక్కను మగా జరుపుకుంటారు. మొదటి రోజున భోగి. శ్రీ రంగనాథుడు గోదాదేవిని వివాహం చేసుకుని భోగభాగ్యాలు ప్రసాదించినందున 'భోగి' ఏర్పడిందనేది ప్రసిద్ధం. భోగి నాడు తెల్లవారుజామునే భోగిపిడకలతో మంటలు వేసి.. ఇంట్లోని పనికిరాని సామాన్లు ఆ మంటలో వేస్తారు. పాత పీడలు తొలగిపోయి నూతనత్వానికి స్వాగతం పలకడం ఇందులోని అంతరార్థం. అదేరోజు సాయంత్రం పిల్లలకు భోగిపండ్లు పోస్తారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన రేగుపళ్లను తలపై నుంచి పోయడం ద్వారా చిన్నారు(లకు శ్రీమన్నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు. వ్యవసాయంతో ముడిపడిన నాలుగు రోజుల పండుగ సంక్రాంతి. పాడిపంటలకు, మనుషులకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. సంక్రాంతి పండుగ రైతన్నకు సంబంధించినదిగా గుర్తించాలి. పంటలు చేతికొచ్చిన వేళ.. ప్రతి పల్లె మురిసిపోతుంది. ఇళ్ల ముందు రంగవల్లులు

ఇంటి లోపల పిండివంటలు, ఆకాశంలో గాలిపటాలు, బసవన్నల ఆటలు, హరిదాసుల పాటలు.. సంక్రాంతి సంరంభం అంతాఇంతా కాదు. సత్యనిష్ట మానవ ధర్మంగా ఉండాలి.

మానవులు తమ ధర్మం ఆచరించాలని ఆర్షవాక్కు. ఎలాంటి వాయిదాలకూ ఆస్కారం ఇవ్వకుండా దైవ, ధర్మకార్యాలు ఆచరించాలి. రెండో రోజు సంక్రాంతి. ప్రతి లోగిలి ధాన్యరాసులతో తులతూగాలని కోరుకునే పండుగ ఇది. కొన్ని ప్రాంతాల్లో గౌరీదేవిని పూజించి పసుపు, కుంకుమలు ముత్తైదువులకు ఇచ్చే సంప్రదాయం ఉంది. ఈ రోజున ప్రతి లోగిలి ముగ్గులతో కళకళలాడుతుంది. తమ ఇంట్లో పాడిపంటలు సమృద్ధిగా కొలువుదీరాలని కోరుతూ పాలు పొంగిస్తుంటారు. ఇంటి లోపల ప్రధాన ద్వారానికి ఎదుట ఆవు పిడకలు పేర్చి.. వాటిపై మట్టి పాత్రలో పాలు తీసుకుని ఉంచుతారు. పాలు పొంగిన తర్వాత.. ఆ పాలతో పాయసం చేసుకుని భగవంతునికి నివేదన చేస్తారు.

మూడో రోజైన కనుమ కర్షకుల పండుగ. పశువుల కొట్టాలను శుభ్రం చేస్తారు. పశువుల ను అందంగా అలంకరించి పూజిస్తారు. పశువుల పాకలోనే పొంగలి వండి భగవంతుడికి నైవేద్యంగా సమర్పిస్తారు. అనంతరం ఆ పొంగలిని పొలాల్లో చల్లుతారు. ఇలా చేస్తే..

పంటలు బాగా పండుతాయని నమ్ముతారు. కనుమ మర్నాడు ముక్కనుమ జరుపుకుంటారు. ఈ రోజున కొత్తగా పెళ్లి అయిన మహిళలు 'సావిత్రి గౌరి వ్రతం ఆచరిస్తారు. అంటే బొమ్మల నోము పడతారు. ముక్కనుమ నాడు సావిత్రి గౌరి వ్రతం ఆచరించే మహిళలకు సౌభాగ్యం కలుగుతుందని విశ్వసిస్తారు.

## అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు

### – హెచ్చరించిన జిల్లా అధికారులు

విజయవాడ,జనవరి13 సంక్రాంతి పండుగలకు దూరప్రాంతాల ప్రయాణికుల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా సహకరించాలని అధికారులు ప్రైవేట్ బస్సు ట్రావెల్స్ ఏజెంట్లను కోరారు. సంక్రాంతి రద్దీని చూపి ప్రైవేట్ బస్సు ట్రావెల్ ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా 14,15 16, 17 తేదీల్లో ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉంటాయన్నారు.

రద్దీని సాకుగా చూపి అధిక ధరలు వసూలు చేసినా, అనుమతిలేని, కండీషన్‌లో లేని వాహనాలు నడిపినా, ఎక్కువ చార్జీలు వసూలు చేసినా మోటర్ వెహికల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రవాణా శాఖ తరపున ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్ ఏర్పాటు చేసి ప్రధాన కూడళ్లయిన పొట్టిపాడు టోల్‌ప్లాజా, కీసర టోల్ ప్లాజా, వారధి, గరికపాడు చెక్‌పోస్ట్ వద్ద గట్టి నిఘా ఉంచి నిబంధనలు ఉల్లంఘించే బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు.

## నరసాపురం ఏటి గట్టు పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందన్న బండారు



ఏలూరు: నరసాపురం ఏటి గట్టు పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పేర్కొన్నారు. నాసిరకం రాళ్ళను వాడటం వల్లే ఏటి గట్టు కొట్టుకుపోయిందన్నారు.ఈ పనులకు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు బినామీ అని తెలిపారు.రాళ్ళ నాణ్యతపై సమర్పించింది. బోగస్ క్వాలిటీ సర్టిఫికేట్ అని వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో తిరస్కరించిన క్వారీ రాళ్లతో పనులు చేస్తున్నారని బండారు తెలిపారు. నాసిరకం పనులకు ఎమ్మెల్యే బాధ్యత వహించి రాజీనామా చెయ్యాలన్నారు. సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. రూ.3,200 కోట్లతో నరసాపురం అభివృద్ధి అంటూ శిలా ఫలకాలు పెట్టారన్నారు. 14 నెలలు అయినా సీఎం శంకుస్థాపన చేసిన పని ఒక్కటి కూడా ప్రారంభానికి నోచుకోలేదని బండారు అన్నారు. నరసాపురం అభివృద్ధి కన్నా ఎమ్మెల్యే అవినీతే ఎక్కువ అన్నారు.

## రైళ్లలో నిలబడే చోటు కూడా కరువే

### – సంక్రాంతికి తోడు అయ్యప్ప భక్తులు

విజయవాడ,జనవరి13 రైళ్లలో రద్దీతో ప్రయాణికుల నానాయాతన పడుతున్నారు. ఓ వైపు అయ్యప్ప భక్తులు మరోవైపు సంక్రాంతి రద్దీతో నిబడడానికి కూడా చోటు లేకుండా ప్రయాణికులు పరుగులు తీస్తున్నారు. రైలెక్కితే చాలన్న రీతిలో ప్రయాణికులు వెళుతున్నారు. ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్టు రైళ్లలో నిలబడి ప్రయాణిస్తుండగా.. ప్యాసింజర్ రైళ్లలో నిలబడటానికి కూడా చోటు ఉండటం లేదు. కాచిగూడ నుంచి చిత్తూరు, బెంగళూరు, యశ్వంత్‌పూర్, తిరుపతి, కర్నూలు, గుంటూరు, గుంతకల్ ఇలా ప్రతి రైళ్లోనూ ప్రయాణికుల రద్దీ తీవ్రంగా ఉంది. బస్సుల్లో ఏకంగా ప్రత్యేక ఛార్జీలు వసూలు చేస్తుండటంతో ప్రయాణికులు రైళ్లను ఆశ్రయిస్తున్నారు. రైళ్లకు సంక్రాంతి రద్దీ పెరిగడంతో హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వెళ్లే రైళ్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో స్థిరపడినవారు, వివిధ పనులపై వచ్చిన వారు సొంతూళ్లకు వెళు తున్నారు. దీంతో మహబూబ్‌నగర్ రైల్వే స్టేషను మీదుగా వెళ్లే ప్రతి రైలుకు రెండు రోజులుగా రద్దీ పెరిగింది. గుంటూరు, కర్నూలు టౌన్, చెన్నైఎగ్మూర్ రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిశాయి.

## ఆర్టీసీకి పెరగనున్న ఆదాయం

### ఉమ్మడి జిల్లా నుంచి పలు ప్రత్యేక బస్సులు

ఆదిలాబాద్,జనవరి13 ఆదిలాబాద్ రీజియన్‌లో సంక్రాంతి పండగ వారం రోజుల్లో భారీగా ఆదాయం సమకూరిందని తెలుస్తోంది. ఈ సారి కూడా పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 13,14,15 తేదీల్లో అదనపు సర్వీసులు నడుపుతుండగా.. తిరుగు ప్రయాణంలో ఈనెల 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీని బట్టి అప్పటికప్పుడు మరిన్ని బస్సులను పెంచేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో ఉన్న డిపోల నుంచి రాష్ట్ర రాజధాని మరిన్ని 55సర్వీసులను నడుపుతున్నారు.నిర్మల్ ,మంచిర్యాల, కాగజ్‌నగర్, సిర్పూర్(టి), బెల్లంపల్లి, మందమర్రి, బాసర ప్రాంతాలకు రైలు సౌకర్యం ఉంది. రైళ్లలోనూ తమ స్వస్థలాలకు చేరేందుకు ప్రయాణికులు పెద్ద ఎత్తున వరుస కడుతున్నారు. దీంతో ఆయా రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. సంక్రాంతి పండగ నేపథ్యంలో వాహనాల రద్దీ ఉంటుందని.. నేరడిగొండ, కడ్తాల్ టోల్ ప్లాజాల వద్ద అన్ని ద్వారాలు తెరిచేశారు. చాలామంది బస్సు ప్రయాణాన్ని ఎంచుకోవడంతో వీటికి డిమాండ్ భారీగా పెరిగింది. సాధారణ రోజుల్లో హైదరాబాద్‌నుంచి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు 500–600 వరకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నడుస్తుంటాయి.

అదే సంక్రాంతికి ముందు మూడురోజులు ఆ సంఖ్య ఇంకా పెరుగుతుంది. ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులు వేసినా సరిపోని పరిస్థితి. దీంతో పలు ప్రైవేటు ట్రావెల్స్ అడ్డగోలుగా ధరలు పెంచడం సామాన్య ప్రయాణికులకు పెనుభారంగా మారింది. చాలామంది ట్రావెల్స్ నిర్వాహకులు సీట్లను బ్లాక్ చేసి మూడింతలు, నాలుగింతల ధరలకు విక్రయిస్తున్నారు. రవాణాశాఖకు ఛార్జీలు ఎగవేసేందుకు తప్పుడు మార్గాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న నిర్వాహకులు ప్రతి స్టేజీలో ఆపుతూ ప్రయాణికులను ఎక్కించుకుంటున్నాయి. ఉన్నతాధికారులు ప్రమాదాలు జరిగిన సమయాల్లో హడావుడి చేయడం, తర్వాత చేతులు దులిపేసు కోవడం సర్వసాధారణమైందనే విమర్శలున్నాయి. పలు ప్రైవేటు ట్రావెల్స్ నిబంధనలను గాలికి వదిలేస్తున్నాయి.

ఆదివారం
14 జనవరి 2024
జర్నలిస్ట్ వార్త తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
RNI NO :Title-Code :-TELTEL02102






## థియేటర్లలో ఏలియన్ మూవీ సందడి..

### తొలిరోజు కలెక్షన్స్ ఎంతో తెలుసా?

తమిళ యంగ్ హీరో శివకార్తికేయన్ లేటెస్ట్ మూవీ 'అయలాన్'. జనవరి 12న థియేటర్లలోకి వచ్చింది. అయితే తెలుగు, తమిళంలో ఒకేసారి రిలీజ్ చేయాలనుకున్నారు.

కానీ థియేటర్ల సమస్య వల్ల తెలుగు వెర్షన్ విడుదల వాయిదా వేసుకున్నారు. అయితే విడుదలకు ముందు హీరో శివకార్తికేయన్ పలు ఆసక్తికర విషయాలు మాట్లాడాడు. అలానే తొలిరోజు బాక్సాఫీస్ దగ్గర ఈ మూవీ కలెక్షన్స్ బాగానే సాధించినట్లు తెలుస్తోంది.

శివకార్తికేయన్, రకుల్ జంటగా నటించిన ఈ సినిమాకు రవికుమార్ దర్శకుడు. ఏఆర్ రెహమాన్ సంగీతమందించాడు. ఈ క్రమంలోనే శివకార్తికేయన్ మాట్లాడుతూ..'అయలాన్ నా డ్రీమ్ ప్రాజెక్ట్ లాంటిది. ఇలాంటి సినిమాల్ని తీయాలంటే శంకర్, ఆ తర్వాత రవికుమారే అని చెప్పొచ్చు. అలాంటి దర్శకుడిని ప్రోత్సహించాలన్నారు.


'అలానే 'అయలాన్' సినిమాకు కచ్చితంగా సీక్వెల్ కూడా ఉంటుందని శివకార్తికేయన్ చెప్పుకొచ్చాడు. ఇకపోతే తమిళంలో 'అయలాన్' సినిమాకు పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. పిల్లలతో కలిసి ఫ్యామిలీ అంతా చూసేలా ఉందనే టాక్ వినిపిస్తుంది. ఈ క్రమంలోనే తొలిరోజు రూ.11 కోట్లకు పైగా గ్రాస్ వచ్చినట్లు సమాచారం. మరి తెలుగు వెర్షన్ రిలీజ్ ఎప్పుడనేది తెలియాల్సి ఉంది. ఆల్రెడీ తమిళంలో రిలీజైన ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' సినిమాని.. తెలుగులో జనవరి 25న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. 'అయలాన్' కూడా అప్పుడే వస్తుందా లేదా అనేది క్లారిటీ రావాలి.




## సైంధవ్‌పై విభిన్నాభిప్రాయాలు

### వెంకీ బెస్ట్ మూటీ అంటున్న డైరెక్టర్

విక్టరీ వెంకటేష్ కెరీర్‌లో 75వ చిత్రంగా తెరకెక్కిన 'సైంధవ్' సినిమా సంక్రాంతి స్పెషల్‌గా శనివారం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చింది. మొదటి నుండి ఈ సినిమాపై పాజిటివ్ వైబ్సే ఉన్నాయి. సంక్రాంతికి భారీ పోటీ ఉన్నప్పటికీ.. కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో మేకర్స్ సంక్రాంతి బరిలోకి 'సైంధవ్'ని దింపారు. ట్రైలర్‌లోనే స్టోరీ మొత్తం చెప్పేసినా.. సినిమా వెంకీ కెరీర్‌లోనే ది బెస్ట్ అని చెప్పుకునే కంటెంట్ ఉంటుందని దర్శకుడు శైలేష్ కొలను మొదటి నుండి చెబుతూ వస్తున్నారు. శైలేష్ చెప్పినట్లే.. ఈ సినిమాలో కంటెంట్ బాగుందని, వెంకటేష్ కెరీర్‌లోనే ది బెస్ట్ చిత్రం అవుతుందని.. ఇప్పటికే ఈ సినిమా చూసిన వాళ్లు సోషల్ మీడియా వేదికగా రియాక్ట్ అవుతున్నారు. నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా 'సైంధవ్' రివ్యూస్ డిఫరెంట్‌గా చూపారు. వెంకీమామ ఇంతకు ముందు సినిమాలతో పోల్చితే.. 'సైంధవ్' బెటర్ స్టోరీ. ముఖ్యంగా రైట్స్ చాలా బాగున్నాయి. ఈ సంక్రాంతికి పైసా వసూల్ సినిమా ఇది... అంటూ ఓ నెటిజన్ ఈ సినిమాకు 5కి 3 రేటింగ్ ఇచ్చారు. కంగ్రాచ్యులేషన్స్ వెంకీమామ.. నా గుండెల్లో ఎప్పుడూ నువ్వే ఉంటావ్.. వెంకీ 75 సైంధవ్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టేశామ్. థ్యాంక్యూ శైలేష్ కొలనుగారు.. అంటూ ఓ నెటిజన్ నిర్మాణ సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు. స్టాఫ్ అదిరింది. వెంకీమామ అదరగొట్టాడు. సెకండాఫ్‌లో ÷ట్స్ అయితే మాములుగా లేవు. ఇందులో ఉన్న ఎమోషనల్ సీన్స్‌కి ఫ్యామిలీ ఆడియెన్స్ బాగా కనెక్ట్ అవుతారు. వెంకటేష్ వన్ మ్యాన్ షో. శైలేష్ కొలను ఫ్యాన్ బాయ్ డైరెక్షన్ అంటే ఇలా ఉండాలి.. అంటూ ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. ఇప్పుడే సైంధవ్ చూశాను. యావరేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్. వెంకటేష్‌గారు చాలా బాగా చేశారు. ఫస్టాఫ్ కంటే సెకండాఫ్ చాలా బాగుంది. మొత్తంగా అయితే సినిమా వేరే లెవల్. నవాజుద్దీన్ సిద్ధిఖి ఈ సినిమాకి సర్‌ప్రైజ్ ప్యాకేజ్.. అంటూ ఓ నెటిజన్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. సంక్రాంతికి వెంకటేష్ హిట్ కొట్టడం మాములే. 5 సంవత్సరాల తర్వాత మళ్లీ సంక్రాంతికి వచ్చాడు.. హిట్ కొట్టాడు. శైలేష్ కొలను ఈ వెంకీ 75తో మళ్లీ వెంకటేష్‌లోని మాస్ చూపించావ్. డిజప్పాయింటింగ్ యాక్షన్ థ్రిల్లర్ అంటూ ఓ నెటిజన్ 2.75 రేటింగ్ ఇచ్చారు. అంతేకాదు ఈ సినిమాకు పాజిటివ్, నెగిటివ్స్ ఏంటో కూడా చెప్పుకొచ్చారు. వెంకటేష్ అభినయం, కొన్ని యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాకు ప్లస్‌లు అని.. ప్లాట్ నేరేషన్, సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, బోర్ కొట్టించే స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు మైనస్‌లని తెలిపాడు.





## కొత్త తరహాలో ది గోట్ లైఫ్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త సినిమా 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమాను అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ ÷-లబెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బ్జడెట్ తో నిర్మించింది. ఏప్రిల్ 10న 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమా పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. ఇవాళ ఈ సినిమా నుంచి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ రిలీజ్ చేశారు. తన స్నేహితుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కు, 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) మూవీ టీమ్ కు ప్రభాస్ తన బెస్ట్ విషెస్ తెలిపారు.

సందర్భంగా పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ నా ఫ్రెండ్ ప్రభాస్ చేతుల మీదుగా 'ది గోట్ లైఫ్' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ఒప్పుకున్నప్పుడే ఈ సినిమా కోసం ఎంత కష్టపడాల్సి వస్తుంది అనేది నాకు తెలుసు. ఐదేళ్లు 'ది గోట్ లైఫ్' సినిమా కోసం కేటాయించాను. మానసికంగా, శారీరకంగా నజీబ్ క్యారెక్టర్ లా మారిపోయాను. ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఈ మూవీ కోసం రాజీ లేకుండా కష్టపడ్డాను.

## కల్కి మూవీపై భారీ అంచనాలు



పభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సైన్స్ ఫిక్షన్ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణ దశ నుంచే పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. భారతీయ పౌరాణిక ఇతిహాసాల స్ఫూర్తితో ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికాపదుకోన్ వంటి అగ్ర తారలు ఈ సినిమాలో భాగం కావడంతో దేశ వ్యాప్తంగా క్రేజ్ ఏర్పడింది. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయబోతున్నట్లు నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ప్రకటించింది. ఈ సందర్భంగా శకొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'మే నెల 9వ తేదీ మా సంస్థకు సెంటిమెంట్. మేము తెరకెక్కించిన 'జగదేకవీరుడు అతిలోక సుందరి' 'మహానటి' 'మహర్షి' చిత్రాలు అదే తేదిన విడుదలైన అపూర్వ ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్నాయి. ఆ సెంటిమెంట్‌ను పునరావృతం చేస్తూ 'కల్కి' చిత్రాన్ని వేసవిలో విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నాం' అన్నారు. కొద్ది మాసాల క్రితం విడులద చేసిన ఈ చిత్ర టీజర్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది.

## నేడు విడుదల కాబోతున్న నాగ్ మూవీ

### ముగ్గురు మిత్రుల కథే నా సామిరంగ

'చాలా విరామం తర్వాత నేను నటించిన మాస్ సినిమా ఇది. నా గత చిత్రాలతో పోల్చితే యాక్షన్ ఘట్టాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సంక్రాంతి సీజన్‌లో పర్‌ఫెక్ట్ మూవీ అని చెప్పొచ్చు' అన్నారు అగ్ర హీరో నాగార్జున. ఆయన నటించిన తాజా చిత్రం 'నా సామిరంగ'. విజయ్ బిన్నీ దర్శకు డు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా నాగార్జున పాత్రికేయులతో ముచ్చటిస్తూ పంచుకున్నారు.

కేవలం 35 రోజుల్లోనే పూర్తయిన నా చిత్రాలు చాలానే ఉన్నాయి. 'నా సామిరంగ' 72 రోజులు పాటు షూటింగ్ జరుపుకుంది. నేను అరవై రోజుల పాటు పనిచేశాను. అయితే షూటింగ్ డేట్ మొదలుకొని రిలీజ్ డేట్ వరకు పక్కా ప్రణాళికతో వేగంగా పూర్తి చేసిన సినిమా మాత్రం ఇదే. మలయాళ మూల కథకు తెలుగు నేటివిటీకి అనుగుణంగా చాలా మార్పులు చేసి ఈ సినిమాను తెరకెక్కించాం. ముగ్గురు మిత్రుల స్నేహబంధం చుట్టూ కథ నడుస్తుంది. ఇందులో ప్రేమ, త్యాగం, నమ్మకం..ఇలా అన్ని అంశాలుంటాయి. హృదయాన్ని కదిలించే ఎమోషన్స్‌తో కూడిన అద్భుతమైన కథ అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ.. ఈ మూడు రోజుల్లో జరిగే కథ ఇది. 1980 నేపథ్యంలో నడుస్తుంది. తెరపై సంక్రాంతి పండగను చూస్తున్న అనుభూతి కలుగుతుంది. కథాంశం తగినట్లు సంక్రాంతి రోజున విడుదల కావడం ఆనందంగా ఉంది.

సినిమాలో నా పాత్ర పేరు కిష్టయ్య. అతను స్నేహం కోసం ఎంతవరకైనా వెళ్తాడు. హీరోయిన్ ఆషికా రంగనాథ్‌తో నాకో ప్రేమకథ కూడా ఉంటుంది. దర్శకుడు విజయ్ బిన్నీ కొరియోగ్రాఫర్ కావడం వల్ల పాటలోనే కథను చెప్పే మంచి నేర్పు ఉంది. ఆయనలోని ఈ ప్రతిభ నచ్చే దర్శకుడిగా అవకాశమిచ్చాను. నా స్నేహితులుగా అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ అద్భుతమైన పర్‌ఫార్మెన్స్ కనబరిచారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నా. ఈ నెలాఖరులో షూటింగ్ మొదలవుతుంది. ఆ తర్వాత కొత్త దర్శకుడితో యాక్షన్ సినిమా చేయబోతున్నా. 'పఠాన్' తరహాలో సాగే డిఫరెంట్ యాక్షన్ జోనర్ చిత్రమది.

